పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 23, 2019.

జిల్లాలో ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల వేరిఫికేషన్ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శనివారంనాడు కాకినాడ కలక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో రేషన్ లైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్ పై కలక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల వేరిఫికేషన్ కార్యక్రమంలో ఓటర్లు ఇంటింటి కి వెళ్లి రేషన్, ఆధార్ కార్డు, ఓటరు కార్డు ఉన్నది, లేని వివరాలు సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఎలక్షన్ కమీషన్ ప్రతి నియోజక వర్గానికి బౌండరీలు మార్క్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజక వర్గ మ్యాప్‌లు, పోలింగ్ స్టేషన్ ప్రాంతం సరిహద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని కలక్టరు తెలిపారు. పోలింగ స్టేషన్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్న వివరాలు పరిశీలించామన్నారు. 1500ఓటర్లు దాటితే కొత్త పోలింగ్ స్టేషన్స్‌కు ఓటర్లను చేర్చడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో 4580 పోలింగ్ స్టేషన్లు ఉండగా 29పోలింగ్ స్టేషన్లు కొత్తవి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిలో 12 పోలింగ్ స్టేషన్లు మెర్జి చేయగా 4597 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని కలక్టరు మురళీధర్ రెడ్డి తెలిపారు. ఒకే ఇంటిలోని ఓటర్లను ఒకే పోలింగ్ స్టేషన్‌కు మార్చడం జరిగిందని ఆయన తెలిపారు. మూడు నియోజక వ ర్గాల్లో లోకేషన్ మార్చడం జరిగిందన్నారు. ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవిల్ అధికార్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవిల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్ డిసెంబరు 16వ తేదీన పబ్లికేషన్ చేయడం జరుగుతుందని అలాగే డిసెంబరు, 16వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు మార్పులు, చేర్పులు క్లైయిమ్స్, అభ్యంతరాలు స్వేకరించడం జరుగుతుందని జనవరి 27వ తేదీన వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఓటర్ల తుది జాబితా ఫిబ్రవరి 7వ తేదీన ప్రచురించడం జరుగుతుందని కలక్టరు తెలిపారు.ఫారమ్ 6లో కొత్త ఓటర్ల నమోదు, ఫారమ్-7 ద్వారా ఓట్లు తొలగింపు ఫారమ్-8 ద్వారా పేరు మార్పులు, తప్పులు సవరింపు మార్పులు, చేర్పులు చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కర ఓటు నమోదు చేసుకోవాలని కలక్టరు మురళీధర్‌రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లు మెర్జ్ చేయడం వల్ల ముసలివారికి ఇబ్బందిగా ఉంటుందని పరిశీలించాలని కలక్టరును కోరారు. అదే విధంగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలన్నారు. ఓటర్ల జాబితాలో తొలగించిన ఓటర్లు మళ్లి జాబితాలో ఉంటున్నాయని ఆ విషయంను కూడా పరిగణలోకి తీసుకోని పరిశీలించాలని కలక్టరును కోరారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ సిహెచ్.సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి తరుపున మందాల గంగ సూర్యనారాయణ, బిజెపి పార్టీ ప్రతినిధి తరుపున దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)